ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి, చామలదేవి అగ్రహారం గ్రామాలలో నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఉపాధి హామీ పనులను సకాలంలో కొలతల ప్రకారం పనిచేసే కూలి గిట్టుబాటు అయ్యే విధంగా పనిచేయాలని సూచించారు.అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నంతన ఎండ వేడిమికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు ఆపన్న హస్తం : ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి

విశాలాంధ్ర-వేపాడ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీఎం సహాయనిధి నిరుపేదలకు అప్పన్న హస్తం లాంటిదని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. మంగళవారం లక్కవరపుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేపాడ మండలం కరకవలస గ్రామానికి చెందిన పాము రోహిత్ కుమార్కి రూ.1లక్ష16వేల రూపాయల చెక్కును ఆమె చేతుల మీద అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే,వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోందన్నారు. ఇది పేదల ప్రభుత్వం వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు.ఈ కార్యక్రమంలో వేపాడ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు,టిడిపి నాయకుడు ఎర్ర ప్రగడ సూర్యం పాల్గొన్నారు.

ఈనెల 19న జోనల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్-2025 పోటీలు

విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలి చరిత్రలో మొట్టమొదటిసారిగా ఉత్తరాంధ్ర స్థాయిలో కూటమిఎమ్మెల్యే ఆర్విఎస్కేకే రంగారావు (బేబినాయన) సహాయ సహకారాలతో ఈనెల 29న రాజా కాలేజీ నిర్వహిస్తున్న బాడీ బిల్డింగ్ పోటీలు లను జయప్రదం చేయాలని నిర్వాహకులు విలేకరులకు తెలిపారు. హైందవ సామ్రాజ్య చక్రవర్తి, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జన్మదిన సందర్భంగా ఈనెల 19న బొబ్బిలి రాజా కాలేజ్ గ్రౌండ్ లో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సహకారంతో శ్రీ హనుమాన్ దీక్షా సేవా సమితి వారిఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలు విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల నుండి సుమారు 150 మంది బాడీ బిల్డర్లు ఈ పోటీలో పాల్గొంటారని,మొత్తం 7విభాగాలలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు ముగడ అనిల్, పొట్టేలు రవి తెలిపారు. శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో మన పట్టణంలో జరగనున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యువత అందరూ హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

విధుల్లోకి తీసుకోవాలంటూ పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : పశుసంవర్ధక శాఖలో గత మూడేళ్లగా పనిచేస్తున్న పశు సంచర వైద్య వాహన కాంట్రాక్టు ఉద్యోగాలను ఉన్నఫలంగా తొలి గించడం అన్యాయమని బాధిత ఉద్యోగులు నిరసనకు దిగారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో పలువురు అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరెట్ గేట్ వద్దకు చేరుకొని తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. రాష్ట్రంలో వివిధ శాఖల సేవలను రాష్ట్ర ప్రభుత్వం సర్వీసెస్ ప్రొవైడర్ ద్వారా అందిస్తుందని, ఏజెన్సీలు ఎన్ని మారినా ఉద్యోగులను కొనసాగిస్తుందన్నారు. ఈ ఏడాది 15వ తేదితో మా కాల పరిమితం ముగిసినట్లు యాజమాన్యం ఉద్యోగులకు ఉన్నపనంగా లేఖలు పంపించడం బాధాకరమని అన్నారు. అతి తక్కువ జీతాలతో ఎన్నో సేవలు అందించిన మమ్మలని నూతన సర్వీసెస్ ప్రొవైడ్ల ద్వారా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రెడ్డి సురేష్, సాయి సతీష్, సూర్యనారాయణ, భద్రకాళి, వైద్యులు కావ్యశ్రీ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంతో సంసిద్ధులను చేయాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : అంగనవాడీలలో చదువుకుంటున్న మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు వయసు గల విద్యార్థినీ విద్యార్థులను ఆటపాటలతో ఉన్నత చదువులకు సంసిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు బూసి నాయుడు, విజయ్ కుమారులు అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం చీపురుపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ సమయంలో రిసోర్స్ పర్సన్స్ తెలియజేస్తున్న విషయాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ప్రతి ఒక్క కార్యకర్త వారి వారి కేంద్రాల ద్వారా విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత చదువులకు సంసిద్ధం చేయాలని సూచించారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా 120 రోజుల శిక్షణ తరగతుల్లో ప్రస్తుతం మొదటి విడత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి విద్యార్థులలో మానసిక ఉల్లాసంతోపాటు సాంస్కృతిక క్రీడా విభాగాలలో కూడా కార్యకర్తలు సిద్ధం చేయాలన్నారు. చీపురుపల్లి ఐసిడిఎస్ పిఓ, ఎం, రాజేశ్వరి, సూపర్వైజర్లు జై పైడి మంగమ్మ, ఎం నాగమణి, పర్యవేక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఆర్ త్రినాధరావు, ఎం నాగేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిసిడిపిఓ మాలతి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దాతలు వితరణ

విజయనగరం-కంటోన్మెంట్ : జామి మండలం కొత్త భీమసింగి ప్రాంతానికి చెందిన రేషన్ డీలర్ వెన్న సత్యనారాయణ, ఈశ్వరమ్మ, కే.బి.వి.మురళి (ఎం.సి), ఎం.జె.వి. తాడిరాజు మంగళవారం నగరంలో పట్టణ నిరాశ్రయుల భోజనం నిమిత్తం (ఇండియన్ రెడ్ క్రాస్) ఆధ్వరంలో కాయగూరలు, నిత్యవసరాల సరుకులు అందజేశారు. వీటి విలువ సుమారు రూ.4000 ఉంటుందని దాతలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్రం సూపర్వైజర్ టీ.బాలు తదితరులు పాల్గొన్నారు.

పత్తికాయవలస రామాలయం నిర్మాణానికి రూ.16 లక్షల నిధులు మంజూరు

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండలం పత్తికాయవలస గ్రామంలో టిడిపి ప్రభుత్వ కాలంలో 16 లక్షల రూపాయలు సిజిఎఫ్ నిధుల కింద శ్రీ రామాలయం నిర్మాణంకు శాంక్షన్ చేయగా గత వైసిపి ప్రభుత్వం వారు దాన్ని రద్దు చేశారు ఇప్పుడు తిరిగి ఆర్ఇసిఎస్ మాజీ అధ్యక్షులు రామచంద్రుడు సహకారంతో సహకారంతో చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు సిఫారసు మేరకు ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డిని కలిసి సమస్యను విన్నవించగా, మంత్రి సానుకూలంగా స్పందించింది రామాలయ నిర్మాణమునకు 16 లక్షల రూపాయలు సిజిఎఫ్ నిధులను ఎన్నికల కోడ్ అనంతరము విడుదల చేయవలసిందిగా మంత్రి సంబంధిత శాఖధిపతులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ ధన రామచంద్రుడు తెలిపారు.

ప్రభుత్వ డీపట్టా భూములను కొనుగోలు చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

తెర్లాం మండల తహసీల్దార్కి విన్నపం

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం మండలం నందబలగ పంచాయతీ రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి రామన్న వలస గ్రామంలో ఉన్నటువంటి పోరంబోకు. డిపట్టా స్థలాలను కొనుగోలు చేస్తున్న వారిపై. ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం తెర్లాం తహసీల్దార్కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న మాట్లాడుతూ నందబలగ గ్రామ రెవెన్యూ పరిధిలోగల సర్వేనెంబర్ 15-14లో డిపట్టా భూమి కొనుగోలు వ్యవహారంలో వెంటనే స్పందించి దర్యాప్తు ప్రారంభించిన తెర్లాం రెవిన్యూ యంత్రంగానికి సిపిఐ పార్టీగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని. ఏదైతే నందబలగా రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి డి పట్టా భూములను కారు చౌకుగా కొనుగోలు చేసి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు పామ్ ఆయిల్ సాగు చేస్తూ కొంతమేర ప్రభుత్వ భూమిని ఆక్రమణలు చేస్తున్నారని. అటువంటి వాటిపై రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించి. ప్రభుత్వ డీపట్టా ప్రభుత్వ పోరంబోకు భూములను కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. కొనుగోలుదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోట అప్పన్న తహసీల్దార్ ను కోరారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి తులసి రామ్ పాల్గొన్నారు. ఈ విష్యం పై తహసీల్దార్ హేమంత్ కుమార్ ను వివరాలు కోరగ నందబలగ గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వం భూములను గుర్తించి అమ్మడం, కొనడం లాంటి లావాదేవీలు జరిగినట్లు అయితే పిఓటి నోటీసులు జారీ చేస్తామన్నారు.ఆ గ్రామ సర్వేయర్, వి ఆర్వోను ఆ భూములు సర్వే చెయ్యమని పంపించామని నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుని ఆ భూములు మా స్వాధీనంలోనికి తీసుకుంటామని తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు.

కార్మికులకు, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు అండగా ఉంటుందని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం ప్రత్యేక ఆలోచనలు చేస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి, అద్వర్యంలో భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల, ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి కొండపల్లి తన క్యాంపు కార్యాలయంలో సమావేశమై కార్మికుల, ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల, ఉద్యోగులకు రావలసిన పిఎఫ్,గ్రాట్యుటీ నేటికి కర్మాగారం చెల్లింపులు చెయ్యలేదని, కర్మకుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఉపాధి లేని పరిస్థితి ఏర్పడిందని,వారు పడుతున్న ఇబ్బందులు మంత్రి దృష్టికి భీశెట్టి బాబ్జి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం చేసిన తప్పులు వల్ల రైతులు,కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, తమ ప్రభుత్వం అప్పుడు జరిగిన పొరపాట్లు సరిదిద్దే ప్రయత్నం చేస్తోందని కార్మికుల, ఉద్యోగుల పీఎఫ్, గ్రాట్యుటీని చెల్లించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని భీమసింగి, తాండవ, ఏటికొప్పాక, అనకాపల్లి,సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు, రైతులకు,ఉద్యోగులకు అండగా ఉండి వారికి న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోసారి ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటానని, మరోసారి అందరం సమావేశం అవుదామని మంత్రి కొండపల్లి అన్నారు. ఈ సమావేశంలో కార్మికుల, ఉద్యోగుల నేతలు ఉంగరాల శ్రీను, రౌతు కనకరాజు, చోడాకుల సూర్యనారాయణ, భీశెట్టి అధిబాబు, బంగారయ్య, వర్మ, సత్యనారాయణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

మీ పాలనలో తప్పులను ఒప్పుకోండి... కూటమి అభివృద్ధిని అడ్డుకోవడం కాదు...

గజపతినగరం, గంట్యాడ మండల అధ్యక్షులు మక్కువ శ్రీధర్, కొండపల్లి భాస్కర్నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో చేసిన తప్పులను ఒప్పుకోవాలని గజపతినగరం, గంట్యాడ మండల అధ్యక్షులు మక్కువ శ్రీధర్, కొండపల్లి భాస్కర్ నాయుడు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ప్రకారమే పనులు జరగాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ విధంగానే కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం ఉపాధిహామీ పనుల్లో 50 శాతం గ్రామపంచాయతీల ద్వారా చేపట్టాలి. ఈనిబంధనలు మేరకే కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీల ద్వారానే పనులు చేపడుతుందన్నారు. నిన్న వైసీపీ నాయకులు పంచాయతీరాజ్, సర్పంచ్ వ్యవస్థను కాలరాస్తున్నారని తెలియజేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్ల పాలనలో పంచాయతీరాజ్ ఛాంబర్ ఎక్కడ పడుకొందన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలాగ కూటమి ప్రభుత్వం పని చేయదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూల్స్ ప్రకారమే పనులు చేపడతారని అన్నారు. వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, గజపతినగరం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చెరుకు లారీ బోల్తా, తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలం రాజయ్యపేట జంక్షన్ వద్ద చెరకు లోడ్తో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. బాడంగి నుంచి రేగిడి మండలం సంకిలి షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరిగే సమయంలో రోడ్డు పక్కన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ మార్గంలో ట్రాఫిక్కు కొంతసేపు అంతరాయం కలిగింది. ప్రమాద విషయం తెలుసుకుని పోలీసులు వచ్చి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకున్నారు. గత వారంలో కూడా బూరాడ జంక్షన్ వద్ద ఇలాగే చెరుకు లారీ బోల్తా పడడం జరిగింది కావున ఓవర్లోడ్తో వస్తున్న చెరకు లారీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎనిమిది మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి : మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి వార్డుకు చెందిన ఒక వ్యక్తిని. అదుపులోకి తీసుకొని అతను వద్దనుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.చిన్నంనాయుడు విలేకరులకు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతుల్లో ఆనందం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : మొక్కజొన్న ఎకరాకు 43 నుంచి 45 క్వింటాళ్ల అంట దిగుబడి అవుతుందని నెల్లిమర్ల రైతు రైతు మజ్జి రాంబాబు ఆనందం వ్యక్తం చేశారు. జెనో మిక్స్ అగ్రి జెనెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు మంగళవారం వేణుగోపాలపురం లో వ్యవసాయ క్షేత్రంలో పలువురు రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పంట వేసేటప్పుడు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలపై పలు విషయాలు చర్చించారు. మొక్కజొన్న జిఎక్స్ 305 విత్తనాల గురించి వివరించారు. కార్యక్రమంలో సమస్త మేనేజర్ ఎన్.ఓంకార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సంతృప్తి చెందేలా వినతులకు పరిష్కారం

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : ఆర్థిక పరమైన అంశాలు, నిలిపివేయమని ఆదేశాలు వచ్చిన అంశాలు తప్ప మిగిలిన అన్ని రకాల వినతులకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. వచ్చిన వినతులను కూలంకుషంగా చదివి, పిటిషనర్లతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, అర్జీదారుల సంతృప్తే ముఖ్యమని భావించి సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో రెవెన్యూ అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, సిఎంఓ, విఐపి గ్రీవెన్స్ల్లో నాలుగు రకాల వినతులు అందుతున్నాయని చెప్పారు. వీటిపై నిర్వహించిన విశ్లేషణలో సరాసరిగా ఒక్కో కుటుంబం నుంచి రెండు వినతులు వస్తున్నట్లుగా తేలిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని, ఏ ఒక్క వినతి అయినా గడువు దాటితే సంబంధిత అధికారికి ఛార్జ్ మెమో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గవారీగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి, రేపటిలోగా నివేదికలు ఇవ్వాలని ఆర్డిఓలను ఆదేశించారు. ఈ నెల 27న జరిగే ఎంఎల్సి ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు, ఎన్నికల తర్వాత నిర్వహించాల్సిన ప్రక్రియపై ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని తాహసీల్దార్లకు సూచించారు. జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ, వచ్చిన వినతులకు సరైన పరిష్కారం చూపిస్తే, రీఓపెన్ కేసుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 94 శాతం సమస్యల పరిష్కారం జరుగుతోందని, ప్రతీరోజూ సమీక్షించడం వల్ల పెండింగ్ తగ్గిందని అన్నారు. రీఓపెన్ కేసులపై మండలాల వారీగా సమీక్షించి, కారణాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డిఓలు, డిప్యుటీ కలెక్టర్లు, తాహసీల్దార్లు, డిటిలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఈనెల 24న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురం అప్పారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 24న గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ ఫీడర్ రోడ్డులో గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురం అప్పారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అమర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించి వలసలు ఆపాలని, ఉపాధి హామీలు 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం 700 రూపాయలు ఇవ్వాలని, మెటీరియల్ రాష్ట్ర ప్రభుత్వ భరించి గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న గుంటూరులో జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కూలీలంతా హాజరు కావాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలంతా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఉపాధి హామీ కూలీల కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలని పని అడిగిన వారికి పని కల్పించాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వడదెబ్బ, గాయాలపాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంతోపాటు కోలుకునే వరకు ఉపాధి వేతనం చెల్లించాలన్నారు. రెండు పూటలా పని విధానం తీసివేసి సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ పక్షపాతాలు ఆపి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దత్తి రాజేరు మండల నాయకులు సారిపల్లి చంద్రుడు, ఎస్ కోట మండల నాయకులు భూరి సన్యాసి, గజపతినగరం మండలం నాయకులు గుని శెట్టి దేముడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్....

సాయి సంపత్ ఎస్టేట్పై చర్యలు తీసుకోండి

జిల్లా జలవనరుల శాఖ ఆదేశాలు

చెరువుల పరిరక్షణ అసాధ్యమే..!

విశాలాంధ్ర- పూసపాటి రేగ: విశాలాంధ్ర దిన పత్రిక లో ఈ నెల 14 వ తేదీన పూసపాటి రేగ మండలం నుంచి ప్రచురితమైన" చెరువుల పరి రక్షణ అసాధ్యమే " అనే శీర్షికకు జిల్లా జలవనరుల శాఖ స్పందించింది.శీర్షిక కదనం ప్రకారం కంధివలస గ్రామం లోని సాయి సంపత్ ఎస్టేట్ లేఔట్ ను ,లంకలపల్లి పాలెం గ్రామం వద్ద చెరువును అధికారులు పరిశీలించి సాయి సంపత్ ఎస్టేట్ లేఔట్ కు ఏటువంటి అనుమతులు మంజూరు చేయలేదని, చెరువులో మట్టి ని 20 పైగా ట్రాక్టర్లు, 2 జేసీబీ లు ఉపయోగించి లేఔట్ లోని రోడ్లు వేసేందుకు తలిచడం పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా గనుల,భూగర్భ శాఖ కు ఆదేశించారు.

ప్రాథమిక పాఠశాలకు బాలమిత్ర ఫౌండేషన్ వితరణ

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో కొత్తకర్ర ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్ బాలమిత్ర ఫౌండేషన్ కి చెందిన బి రామరాజు సుమారు 20 వేల రూపాయలు విలువ చేసే మెటీరియల్ ను పాఠశాలకు డొనేట్ చేయడం జరిగింది. మంగళవారం ఈ మెటీరియల్ ను మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్ చేతుల మీదుగా, ఫౌండేషన్ ప్రతినిధి మరియు సి ఆర్ ఎం టి రెడ్డి శంకర్రావు తో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వి.వి.ఎల్ నరసింహులు కి అందించారు. గ్రీన్ చాక్ బోర్డులు, ఫర్నిచర్,పెన్నులు మరియు పిక్చర్ చార్టులు పాఠశాలకు అందించారు. ప్రభుత్వ పాఠశాలకు ఈ రకమైనటువంటి చేయూత అందించడం పట్ల బాలమిత్ర ఫౌండేషన్ వారిని గ్రామస్తులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది కొనియాడారు.

37మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస : జిల్లా అంధత్వ నివారణ సంస్థ విజయనగరం వారి ఆదేశాల మేరకు స్కూల్ చిల్డ్రన్స్ ఐ స్క్రీనింగ్ టెస్ట్ చేసి విజన్ ప్రాబ్లెమ్ ఉన్న విద్యార్థులకు పీహెచ్సి వియ్యంపేట వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ చేతులమీదుగా డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థినిలకు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.సాంబశివరావు ఆధ్వర్యంలో 10 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ సి.హెచ్.ఈశ్వరరావు తెలిపారు. ముసిరామ్, రామలింగాపురం, నిమ్మలపాలెం, వీరభద్రపురం, యు.పి. స్కూల్స్ మరో 7గురు విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. పిల్లలు కళ్లద్దాలు జాగ్రత్తగా వాడుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పిల్లలు భోజనంతోపాటు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, రాగి మాల్ట్, క్యారెట్, బొప్పాయి ఆహార పదార్ధాలు తింటే కళ్ళు బాగా కనబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ నరసింహా రావు, హెచ్.ఎస్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, స్టాఫ్నర్స్ దీప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా అధ్యాపకులకు ట్రెజర్ హంట్ ఆటను నిర్వహించారు. ఈ ఆటలో మహిళా అధ్యాపకులను మదర్ తెరిస్సా, కల్పనా చావ్లా, సరోజినీ నాయుడు, ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరాగాంధీ అనే ఐదు జట్టులుగా విభజించారు. ఎంతో ఉత్సాహంగా, ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఆటలో మదర్ తెరిస్సా జట్టు సభ్యులు విజయం సాధించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు విజయం సాధించిన మదర్ తెరిస్సా జట్టు సభ్యులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మరింత ముందుకు సాగాలని, ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

40 లీటర్ల నాటు సారా పట్టివేత

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో మంగళవారం ఆంధ్ర రిజార్వాయిర్ ప్రధాన కాలువలు పరిసర ప్రాంతాల్లో ఆంధ్ర పోలీసులు మాటు వేసి 40 లీటర్లు నాటుసారా పెట్టుకున్నారు. ఈ పట్టివేతలో నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపనున్నట్లు ఆంధ్ర ఎస్ఐ కె సీతారాం తెలిపారు.

నేడు పోలిపల్లి అమ్మవారి జాతర ప్రసాదాల తయారీ టెండర్ల బాక్స్ ఓపెన్

విశాలాంధ్ర-రాజాం : మార్చి నెల 9,10,11 తేదీల్లో జరుగనున్న రాజాం శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని 'ప్రసాదాల కౌంటర్' కు పులిహోర, లడ్డూ సప్లై చేసేందుకు ఈ నెల 19 వ తేదీ బుధవారం టెండర్లు బాక్సు ఓపెన్ చేస్తామని ఈ.వో మాధవరావు తెలిపారు. పులిహోర 150 గ్రాముల ప్యాకెట్, లడ్డూ 80 గ్రాముల ప్యాకెట్ ఉండాలన్నారు. అలాగే, తయారీకి వినియోగించాల్సిన ఐటమ్స్ కూడా స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు.ఆసక్తికలవారు వీటిని పరిగణనలోకి తీసుకొని, రూ.2 వేలు డిపాజిట్ చెల్లించి టెండరు దాఖలు చేయాలన్నారు. నాణ్యతాప్రమాణాలు దెబ్బతినకుండా తక్కువ ఖరీదుకు టెండరు దాఖలు చేసిన సప్లైదారునికి టెండరుదారునికి ఖరారు చేయడం జరుగుతుందన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణలో విద్యలో అనేక మెళకువలు నేర్చుకోండి : ఎంపీడీవో

విశాలాంధ్ర-తెర్లాం : మంగళవారం మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో మండలంలో పనిచేస్తున్న88 మంది అంగన్వాడీ కార్యకర్తలకు జరుగు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఆర్ రాంబాబు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొందిన డిఆర్పీలు చెప్పినది విని అందులో మెలకువలు నేర్చుకొని అంగనవాడి పిల్లలకు చక్కనైన బోధన, క్రమశిక్షణ అందించాలని ఆయన తెలిపారు. ఎంఈఓ జె త్రినాధరావు మాట్లాడుతూ ఈ మంచి అవకాశాన్ని అంగన్వాడి కార్యకర్తలు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఆర్ పాపారావు, ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ఎస్ఆర్ రమేష్, బాడంగి సిడిపిఓ రాజ్యలక్ష్మి, సూపర్వైజర్లు ఉషారాణి, వెంకటలక్ష్మి, డిఆర్పీలు కే సత్యనారాయణ, ఎన్. త్రినాధరావు, ఎ.శ్రీ ను, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విమర్శలకు తావు లేకుండా ఉపాధి హామీ పనులు జరగాలి

విశాలాంధ్ర-బాడంగి : ఉపాధి హామీ పథకం పనులలో ఎటువంటి అవకతవకలకు తాగకుండా పనులు చేపట్టాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మండలం పిన్నవలస పైలివాని చిరువులు జరిగిన ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మంది పనికి పర్మిషన్ ఇవ్వగా 70 మంది హాజరవ్వడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ శాతం పనుల్లో హాజరై ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వేసవి కావడం వల్ల భూమి గట్టిపడటం తో పనులు చేయడానికి ఇబ్బంది కలుగుతుందని కూలీలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉదయం 6:30కి ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చూడాలని కోరారు. ఫలితంగా కూలీలకు అధిక వేతనం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కోరెడ్ల విజయ గౌరి గెలుపు ఖాయం

సీఐటీయూ పూర్వ జిల్లా కార్యదర్శి చల్లా జగన్

విశాలాంధ్ర-వేపాడ : ఉపాధ్యాయ ఏమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్, యుటిఎఫ్, ప్రజాసంఘాలు మద్దతుతో పోటీచేస్తున్న కోరెడ్ల విజయగౌరి గెలుపు ఖాయం అని సీఐటీయూ జిల్లా పూర్వ కార్యదర్శి చల్లా జగన్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఐ.జగదీశ్వరరావులు అన్నారు. మంగళవారం, వేపాడ, మండలంలోని ఉపాధ్యాయ ఓటర్లను చైతన్య పరిచారు.నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే యుటిఎఫ్ సంఘం, ప్రజలకోసమే జీవించే కుటుంబ నేపథ్యం ఉన్న యుటిఎఫ్ నాయకుల కోరిక మేరకు కోరెడ్ల విజయ గౌరినే ఎన్నుకుందామని ముక్తకంఠంతో తెలియజేస్తున్నట్లు నాయకులు తెలిపారని.ఈ సందర్భంగా మండలంలోని సోంపురం, వేపాడ ఉన్నత పాఠశాలలోను, దబ్బిరాజుపేట, భర్తవానిపాలెం వీలువర్తి,నీలకంతరాజపురం, బానాది, పాటూరు, బొద్దాం వీరనారాయణం గ్రామాల్లో కలిసామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయ ఓటర్లను కలిసి పిడిఎఫ్ అభ్యర్థి అయిన కె.విజయకి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు.

ఆధార్ ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో రామకృష్ణ

విశాలాంధ్ర-బాడంగి : మండలంలో చేపడుతున్న ఆధార్ ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఎంపిటిఓ రామకృష్ణ సూచించారు. ఆధార్ ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కోటిపల్లిలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఆధార్ క్యాంప్ ను అయినా మంగళవారం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిజానికి ఈ క్యాంప్ గజరాయనివలసలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారి సూచనల ప్రకారం కోటిపల్లి పరిధిలో సున్న (0-6) నుండి ఆరు సంవత్సరాల మధ్య ఉన్న పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కోటిపల్లిలో ఏర్పాటు చేసామని తెలిపారు. అవసరమైన చర్య కాబట్టి ప్రజలందరూ కూడా దీన్ని గుర్తించి ప్రతి ఒక్కరు ఇంతవరకు నమోదు చేసుకోలేని వాళ్లంతా ఈఅవకాశాన్ని వినియోగించుకుని, సిబ్బందికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

లోకేష్‌ను కలిసిన కళా వెంకటరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీపురుపల్లికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకొని వెళ్లారు. ప్రత్యేకించి ఏపీఎస్ఈబిలో కొనసాగుతున్న చీపురుపల్లి ఆర్ఈసిఎస్‌ను పునరుద్ధరణ జరవి యధావిధిగా కొనసాగించాలని మంత్రి లోకేష్‌ను కోరారు. అదేవిధంగా నియోజకవర్గానికి సంబంధించి కొన్ని సమస్యలను కూడా ఈ సందర్భంగా కళా వెంకట్రావు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

మహాశివరాత్రికి ముమ్మర ఏర్పాట్లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు ముమ్మర ఏర్పాట్లను చేస్తున్నారు. మంగళవారం మండలంలోని ఎస్ కోట పట్టణం, పుణ్యగిరికి వెళ్లే రహదారి, బర్మా కాలనీ తదితర ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా ఉన్న మట్టిని, తుప్పలను డోజర్‌తో తొలగించారు. శివరాత్రి ఉత్సవాలలో రోడ్డు మార్జిన్ దాటి రోడ్డుపైకి దుకాణదారులు రాకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పంచాయతీ అభివృద్ధి అధికారి అనురాధ పుణ్యగిరికి వెళ్లే రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించి అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయించారు. పట్టణంలోని విశాఖ అరకు రహదారిలో గల దేవిగుడికూడలి నుండి శ్రీనివాసమహల్ వరకు స్థానిక ఎస్. ఐ గంగరాజు పరియవేక్షణలో రోడ్డు ఇరువైపులా ఆక్రమనలను తొలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ, పోలీసుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను ప్రైవేటు ప్లేస్కూల్స్‌కు దీటుగా తీర్చిదిద్దాలి

జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యంనాయుడు

విశాలాంధ్ర-గరివిడి : 120 రోజుల జ్ఞానజ్యోతి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జడ్పీహెచ్ఎస్ కొండపాలెంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యంనాయుడు మంగళవారం కార్యక్రమం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రైవేటు ప్లేస్కూల్స్‌కు దీటుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత అంగన్వాడి టీచర్స్ పై ఉందని, అంగన్వాడి కేంద్రాలని మోడల్ అంగన్వాడి కేంద్రాలుగా హబ్ అంగన్వాడీలుగా తీర్చిదిద్దడానికి ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషి చేయాలని అలాగే అంగన్వాడీల్లో ఆటలు పాటలు ద్వారా కేంద్రీకృత విద్యా విధానాన్ని అమలు చేయడానికి వరల్డ్ బ్యాంక్ సహకారంతో ప్రథం రథం సాంకేతిక సహకారంతో అంగన్వాడీ టీచర్స్‌కి 120 రోజుల శిక్షణా కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతుందని. ఈ విధంగా మన జిల్లాలో సుమారుగా 2500 అంగన్వాడి టీచర్స్‌కి జిల్లావ్యాప్తంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలలో ఆటలు పాటల ద్వారా కృత్యాధార బోధన చేయాలని, వరల్డ్ బ్యాంక్ సహకారంతో అంగన్వాడీలని బలోపేతం చేయడానికి సాల్ట్ అనే కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని ఆ కార్యక్రమంలో భాగంగానే ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలియజేయడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చదవడం ,రాయడం, అంకగణితంలో అంకెలు, కలుపుట, తీసివేత మొదలైన కార్యక్రమాల ద్వారా పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి కలిగేలాగా ప్రతి అంగన్వాడి టీచర్ కృషి చేయాలని కోరడం జరిగింది. దాతల సహకారంతో అంగన్వాడీ కేంద్రాలలో యూనిఫామ్ ను అమలు చేయాలని, ఇంగ్లీష్ మీడియంలో చిన్న చిన్న పదాలు మాట్లాడించాలని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ఆరు రోజులు అనగా ఈనెల 18 తేదీ నుండి 24 వరకు జరుగుతుందని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ఎన్రోల్మెంట్ పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని, అంగన్వాడి కేంద్రాల్లో మొక్కలు పెంచడం తద్వారా చిన్నపిల్లల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. విరాళాలు సేకరించి అంగన్వాడీ కేంద్రాల్లో టీవీలు మరియు ఇతర అవసరమైన సామగ్రిని తయారు చేయడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. డిఈఓ, సిడిపిఓ, అంగన్వాడీ టీచర్స్, ఎంఈఓ, 13 అంగన్వాడి కేంద్రాల్లో యూనిఫామ్ అమలు చేయడానికి తమ వంతుగా యూనిఫామ్ ఇస్తామని తెలియజేయడం జరిగింది. 120 రోజుల జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ ప్రోగ్రాంలో భోజనాలు ఏర్పాట్లు, ఇతర ఏర్పాట్లు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని ట్రైనింగు క్రమశిక్షణతో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండి, డీఆర్పీలు చెప్పిన విషయాలన్నీ రాసుకొని అవన్నీ కూడా అంగన్వాడి కేంద్రాల్లో అమలయ్యే విధంగా తద్వారా అంగన్వాడిని బలోపేతం చేయాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఎన్రోల్మెంట్ పెంచడం ద్వారా ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా గరివిడి మండల విద్యాశాఖ అధికారి పి. రామారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 డి.అప్పన్న, కాంప్లెక్స్ చైర్మన్ ఎం. నిర్మల, సీడీపీవో యన్.ఆరుద్ర కెఆర్పియస్ ఏ.వి. శ్రీనివాస్, పి.జగన్నాధం డి ఆర్ పి యస్ కె.వి.రమణ, డి.సతీష్, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ ఎం.జ్యోతి, ఎం.ఎం.సుబ్బలక్ష్మి హాజరైయ్యారు.

జర్నలిస్టులపై దాడులు అమానుషం

- తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన జర్నలిస్టులు
- దాడికి పాల్పడిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలి
- ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చేయాలి

విశాలాంధ్ర-మెంటాడ : మక్కువ మండలం ప్రజాశక్తి దినపత్రిక విలేకరి మల్యాడ రామారావు పై దాడికి పాల్పడిన మక్కువ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు పై క్రిమినల్ కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని మెంటాడ మండల జర్న లిస్టుల సంఘం ధర్నా చేపట్టారు.మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజాసంఘాలు, జర్న లిస్టులు అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా పత్రికా స్వేచ్ఛను హరించడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ ను నేలరాసే కార్యక్రమం లో కూటమి ప్రభుత్వం వ్యవహారించడం,గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికీ తేడాలేదని జర్న లిస్టులు డిమాండ్ చేశారు.ఈ విషయంలో దాడికి పాల్పడిన వేణుగోపాల్ నాయుడు ని తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజలపక్షాన నిలబడే విలేకరి పై దాడి చేయడం పట్ల కూటమి మంత్రులు చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని మండల జర్న లిస్టులు డిమాండ్ చేశారు.అనంతరం మండల తహశీల్దార్ కొరాడ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు , కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, మండల జర్న లిస్టులు సంఘ నాయకులు సిహెచ్ శివ కేశవ నాయుడు, కెంగువ ఈశ్వరరావు, కొరిపిల్లి శ్రీనివాసరావు, ఏ సత్యనారాయణ,యు సత్యం,ఎం రామకృష్ణ, లక్ష్మణరావు, బిజెపి జిల్లా కార్యదర్శి నాళం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన అంగన్వాడీల జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రంమైన వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలో ఉన్న 74 మంది అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఎన్.నాగభూషణం ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం రెండు సెక్షన్లుగా విడదీయడం జరిగిందని, మంగళ, బుధ, గురువారాలు 18వ తేది నుండి 20వ తేది వరకు మొదటి విడతగా, అలాగే సోమ, మంగళ, బుదవారాలు 23 నుండి 25 వరకు రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని 66 ప్రధాన అంగన్వాడీలుండగా 8మినీ అంగన్వాడీలతో కలిపి 74 మంది అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల ధృవ పత్రం కొరకు శిక్షణ పొందుతారన్నారు. ఈ శిక్షణలను ఉపాధ్యాయ రిసోర్సు పర్సన్‌లు, రౌతు శ్రీను, టీ.వెంకటరావు, వై.వి.శంకర రావులు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తారన్నారు.ఈ శిక్షణ కార్యక్రమమును మండల అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని జ్ఞానజ్యోతి ధృవపత్రాలను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 పి.బాల భాస్కరరావు, వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్.వల్లి, ఏసీడిపి లక్ష్మీ బాయి,ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు, కామేశ్వరి, భాగ్యవతీలు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రాప్తి మేరకు సంబంధిత జిల్లాలలో గల మండలాలకు చెందిన అంగన్వాడి సిబ్బందికు మొదటి విడతగా ఫిబ్రవరి 18 నుండి 20వ తేదీ వరకు, రెండవ విడతగా ఫిబ్రవరి నెలలో 22 24 25 తేదీలలో జరుగును పై శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో జరుగును. రాష్ట్రవ్యాప్తంగా 1344 ఆయా పరిధిలో ఉన్న త పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు జరుగునని సిడిపిఓ ఉమాభారతి చెప్పారు. పై శిక్షణా కార్యక్రమం సంబంధించి గంట్యాడ ఉన్నత పాఠశాల మరియు బోండపల్లి మండలానికి సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగునని సిడిపిఓ ఉమాభారతి తెలియజేశారు శిక్షణ సమయం ఉదయము పది నుండి సాయంకాలం 5 వరకు జరుగునని సిడిపిఓ తెలియజేశారు.

ల్యాండ్ కన్వర్షన్‌తో ఈకంపెనీకి పనిలేదా..!

- చలానా కట్టి ప్రక్రియ వదిలేసిన యాజమాన్యం
- రెండేళ్ళగా కంపెనీ కొనసాగుతున్నా పట్టించుకోని అధికారులు
- జాగరంలోని ఓవాటర్ కంపెనీ నిర్వాకం

విశాలాంధ్ర-జామి : ఎక్కడైనా వ్యవసాయ భూములను ఇతర అవసరాలకు వినియోగిస్తే ప్రభుత్వ నిభంధనల మేరకు భూబదలాయింపు జరిగి తీరాలి. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ద్వారా ఆర్‌డివో కార్యాలయానికి తమ ఫైల్‌ను పంపించి తద్వారా ఆర్‌డివో అనుమతితో కన్వర్షన్ ప్రక్రియ పూర్తి అవుతుంది. కన్వర్షన్ నిమిత్తం ప్రభుత్వం ఆదేశించిన మేరకు చలానా కట్టాల్సి ఉంటుంది. ఇదంతా రియల్ వ్యాపారులకు బాగా తెలిసిన విషయమే. కానీ మండలంలోని ఓ కంపెనీ యాజమాన్యం వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి ఈస్థలంలో రెండేళ్ళగా ఉత్పత్తులు చేస్తున్నారు. కానీ ల్యాండ్ కన్వర్షన్ విషయంలో ఏమాత్రం నిభంధన పాటించలేదు. వారి తీరు ఇలా వుంటే రెవెన్యూ అధికారులు కనీసం ఈకంపెనీ కన్వర్షన్ విషయంలో పట్టించుకోకపోవడం మరో విశేషం. వివరాల్లోకి వెళితే.. మండలంలోని జాగరం రెవెన్యూలోని సర్వేనెం 248, 249లలో దంతులూరి సునీల్ పేరుతో దాదాపు 3ఎకరాల వ్యవసాయభూమిని రెండేళ్ళ క్రితం కొనుగోలు చేసారు. ఈస్థలంలో బేవ్యూ బెవరేజస్ ప్రై.లి. పేరుతో ఓ భారీ వాటర్ తయారీ కంపెనీని కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేసారు. నిభందనల మేరకు వ్యవసాయ భూమిని కన్వర్షన్ నిమిత్తం 2023 మే17న దంతులూరి సునీల్ పేరుతో రూ.1,25,200లను చెల్లించి చలానా తీసారు. అప్పటి వరకు ప్రక్రియ బాగానే నడిచింది. అయితే కన్వర్షన్‌కు సంభందించిన ఫైల్‌ను ఆర్‌డివో కార్యాలయానికి పంపించలేదు. చలానా కాపీయే కన్వర్షన్ కాపీగా అందరికీ కంపెనీ యాజమాన్యం చూపించడం విశేషం. రెండేళ్ళ క్రితం కన్వర్షన్ కోసం చలానా తీయడం ఒకెత్తు అయితే అప్పటినుంచి కంపెనీ తమ ఉత్పత్తులను భారీగా తయారు చేసి రవాణా చేసుకోవడం మరో ఎత్తుగా చెప్పుకోవచ్చు. ఇంతలా కంపెనీ నిభందనలను పాటించకపోయినా స్థానిక రెవెన్యూ అధికారులు మౌనం వహించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కంపెనీ కన్వర్షన్ ప్రక్రియను విశాలాంధ్ర స్థానిక తహశీల్దార్ కార్యాలయం లోనూ, ఆర్‌డివో కార్యాలయంలోనూ అధికారుల సహకారంతో పరిశీలన చేసింది. కన్వర్షన్ ప్రక్రియ అసలు ప్రారంభించలేదని, కేవలం చలానా మాత్రమే తీసారని తెలిసింది. చలానాలో పేర్కొన్న సర్వే నెంబర్లు 248/44లో 0.47సెంట్లు, 249/3లో 0.68 సెంట్లు, 249/4లో0.90 సెంట్లు, 249/5లో0.70 సెంట్లు, 249/6లో0.38 సెంట్లు చొప్పున నమోదు చేసారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఈకంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి..!

హైకోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే జిల్లాలో ఉపాధి పనులు

- మంజూరు చేసిన పనులు ఆపివేయమని ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనలేదు
- జిల్లా నీటియాజమాన్య సంస్థ, ప్రాజెక్టు డైరెక్టర్ శారదదేవి

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్ర హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారమే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు చేపడుతున్నామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, శారదదేవీ తెలిపారు. జిల్లాలోని మూడు గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్లు ఉపాధిహామీ పనులను వెండర్లకు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ పై రాష్ట్ర హైకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 5వతేదీన తీర్పును వెలువరిస్తూ పనులను వెండర్ లకు కేటాయించి నప్పుడు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలోని సెక్షన్ 16 పరిదిలో సబ్ సెక్షన్ (5) మరియు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ తేదీ 31.03.2022 న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం నడుచుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరు చేసిన ఉపాధి పనులు నిలిపివేయమని న్యాయస్థానం తమ తీర్పులో ఎక్కడా పేర్కొనలేదని వివరించారు. ఉపాధిహామీ చట్టంలోని సెక్షన్ 16 సబ్ సెక్షన్ (5) లో పేర్కొన్న నిబంధనలు, రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ(01-03-22న జారీ చేసిన మెమోను అనుసరించి మాత్రమే జిల్లాలో పనులను వెండార్ల ద్వారా జరిపిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ఉపాధిహామీ చట్టంలో 15(5) నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీలో చేపట్టిన పనుల విలువలో కనీసం 50శాతం ఆ పంచాయతీ ఆధ్వర్యంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఉంది. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన రేగిడి ఆమదాలవలస మండలం లక్ష్మీపురం, మునకాయవలస, గుళ్లపాడు పంచాయతీలతో సహా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మంజూరైన పనుల విలువలలో 80శాతంపై గానే గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పేర్కొన్నారు. లక్ష్మీపురంలో 88,13శాతం, మునకాయవలసలో 83.64శాతం, గుళ్లపాడులో 87.41శాతం పనులు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలోనే నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల్లో జరుగుతున్న ఉపాధిపనుల్లో 80శాతం విలువ గల పనులు ఆయా పంచాయతీల ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని. ఆన్లైన్ NREGA. NIC. IN కూడా దీనిని స్పష్టంగా గమనించ వచ్చన్నారు. మూడు గ్రామపంచాయతీలు వెండార్ల ద్వారా పనులు చేయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయని, దీనిపై జిల్లా యంత్రాంగం ద్వారా కౌంటర్ దాఖలు చేస్తూ ఉపాధిహామీ చట్టంలోని సెక్షన్ 16 సబ్ సెక్షన్(5)లో పేర్కొన్న నిబంధనలు. రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ 01.03.2022న జారీ చేసిన మెమోను అనుసరించి పనులు కేటాయించినట్లు రాష్ట్ర హైకోర్టుకు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఆదర్శనగర్‌లో ఘనంగా అర్బన్ హెల్త్ సెంటర్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజాం : సామాజాభివృద్ధికి ప్రాథమిక ఆరోగ్యం, విద్య చాలా ముఖ్యాంశాలని రాజాం మున్సిపాలిటీ కమిషనర్ జె . రామఅప్పలనాయుడు అన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆదర్శనగర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ యు. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, వైద్య సిబ్బంది నిబద్ధతతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ద్వారానే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారం కాగలదని అన్నారు. అనంతరం ఆశా వర్కర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ తిలకించారు. వైద్యాధికారి డాక్టర్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రంలో 60 రకాల వైద్య పరీక్షలు, 175 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభావతి జాగృతి ట్రస్ట్ వ్యవస్థాపకులు సప్పటి వసంతరావు, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్, ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ ఆరోగ్య కేంద్రం ఉత్తమ సేవలు అందించిన రాంబాబు, హరిబాబు, సంతోషి కుమారి దుశ్శాలువ, మెడల్, సర్టిఫికెట్‌తో, కమిషనర్ అప్పలనాయుడు వైద్యాధికారులు చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఎ.ఇ.రామ్ వెంకట్‌రాజ్, వైద్యాధికారిణి డాక్టర్ కె.అనుషా. ఆఫ్తాల్మిక్ అధికారి ఎస్. వసంతరావు, ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి కళావతి, లాబ్ టెక్నీషియన్ సింహాచలం, సిబ్బంది. ఆశా వర్కర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. యస్. జీవన రాణి అధ్యక్షతన ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు, మరియు పర్యవేక్షణ సిబ్బంది ఏఎన్ఎంలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా మాత శిశు సేవల పైన, వ్యాధినిరోధక టీకాలపైన, ప్రధాన మంత్రి మాతృ సురక్ష అభియాన్, ప్రధాన మంత్రి మాతృ వందన యేజని, మలేరియా, డెంగు, తదితర అంశాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ జీవనరాణి మాట్లాడుతూ వందరోజుల టివి కార్యక్రమం ఐసిడిసి లెప్రసీ తదితర జాతీయ కార్యక్రమాలపై ఇచ్చిన లక్ష్యాన్ని ఆన్లైన్లో పొందుపరచాలన్నారు అదేవిధముగా గులియన్ బారే సిండ్రోమ్ వైరస్ లక్షణాలు ముఖ్యంగా వొళ్లంత తిమ్మిర్లుగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తి కడుపు నొప్పి, జ్వరంతోపాటు వాంతులు అవుతాయని కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా, వైరస్ ల ద్వారా సోకుతుంది ఈ వ్యాధి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపైన తీవ్ర ప్రభావం చూపుతుందని నాడీ వ్యవస్థను ఈ వైరస్ దెబ్బతీస్తుంది. దీంతో రోగి పక్షవాతం బారిన పడే అవకాశం ఉందన్నారు. అయితే ఇది అంత ప్రమాదకరము కాదని, దీని గూర్చి ఎక్కువగా ఆందోళన చెందవలసిన అవసరము లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ లేప్రర్సి & టిబి అధికారి డా. కె. రాణి , జిల్లా టీకా అధికారి డా. ఆర్. అచ్యుత కుమారి,. డిపిఎమ్ఓ డాక్టర్ ఎన్ సూర్యనారాయణ, సత్యనారాయణ, డెమో వి.చిన్నతల్లి, జిల్లా మలేరియా అధికారి వై మని ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహన షోరూం యాజమనులతో సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జిల్లాలో ఉన్న అన్ని వాహన షోరూం యాజమనులతో మంగళవారం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డి. మణి కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్నీ వాహన షోరూమ్‌లు క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని, ఎవరైత ఇప్పటి వరకు రెన్యువల్ చేసుకోలేని షోరూమ్‌లు అన్నీ ఫిబ్రవరి నెల చివరికల్లా రెన్యువల్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. టి.ఆర్ లేకుండా వాహనాన్ని సంబందిత యజమానికి ఇవ్వరాదని, అలాగే జిల్లాలో ఉన్న డీలర్స్, సబ్ డీలర్స్ అందరూ కచ్చితంగా ఫామ్ - 16ఆ వాహన్ పోర్టల్‌లో సమర్పించాలన్నారు. వాహనం విక్రయించేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ఇవ్వాలని, సుప్రీం కోర్ట్ ఆదేశాలమేరకు విక్రయించిన ప్రతి వాహనానికి హెచ్. యస్. ఆర్.పి నంబర్ ప్లేట్లను బిగించాలన్నారు.మార్చి నెల నుండి జిల్లాలో ఉన్న అన్నీ వాహన షోరూమ్‌లను తనిఖీ చేస్తామని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవాటిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన గ్రంథాలయ సేవా సంఘం



విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : జిల్లా గ్రంథాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ సేవా సంఘం విద్యార్థులకు యువతకు కావలసిన పోటీ ప్రవేశ పుస్తకాలను సుమారు 200 మందికి అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రంథ సేకరణ మరియు పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు అందించవలసిన పుస్తకాలలో ఆర్.ఎస్.ఆర్.బి, ఆర్.ఆర్.బి, ఎస్.ఎస్.సి, మెడికల్, ఎయిర్‌ఫోర్స్, నేవి, కంప్యూటర్, గ్రూప్ డి, గ్రూప్ బి, గ్రూప్ 4 పుస్తకాలు ఉన్నాయని అన్నారు విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు అవరోదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, గ్రంథాలయం పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ జతరలో అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలం కొప్పెర్ల గ్రామంలో బుధవారం నుండి మూడు రోజులు జరిగే జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ జాతర ప్రతి సంవత్సరం విశేషంగా భక్తులు పాల్గొంటారు. ఈ జాతరలో పార్వతమ్మ అమ్మవారి అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో జరిగే అన్నదానం కొరకు పార్వతి అమ్మ భక్తులైన జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పల రాజు కలిసి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. అని పార్వతమ్మ జాతర నిర్వాహక కమిటీ తెలిపింది.

21, 22 తేదీల్లో 'శారద' అంతర నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

నేడు ఎస్.కోట నియోజకవర్గ టీమ్ సెలక్షన్స్

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్లో ఈనెల 21,22, తేదీలలో కంటకాపల్లికి చెందిన "శారద పరిశ్రమ" యాజమాన్యం వారి సహకారంతో విజయనగరం ఉమ్మడి జిల్లాలోగల అంతర నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు విజయనగరం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూరిబాబు సెక్రటరీ కె.వి.ఎ.ఎన్.రాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేసారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు "శారద" యాజమాన్యం వారి ఆర్థిక సౌజన్యంతో ప్రథమ బహుమతిగా రూ.లక్షా25వేలు, 2వ బహుమతిగా రూ.60వేలు, 3వ బహుమతిగా రూ.30వేలు, 4వ బహుమతిగా రూ.25వేల నగదుతో పాటూ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు రవాణా చార్జెస్ సైతం అందించనున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గ టీమ్ సెలక్షన్స్ కొత్తవలసలోని భారత్ డెఫెన్స్ అకాడమీ గ్రౌండ్‌లో బుధవారం మధ్యాహ్నం 2గంటల నుంచి జరగనున్నాయని ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో హాజరుకావాలని వారు కోరారు.

రైతు సేవా కేంద్రాలలో రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి స్వాతి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : రైతు సేవ కేంద్రాలలో పేర్లు రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ స్వాతి కుమారి తెలిపారు. మంగళవారం కల్లే పల్లి రైతు సేవ కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రైతులు రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకుని గుర్తింపు కార్డు పొందే విధంగా ఉండాలని తెలిపారు. ఒక రైతుకు ఎన్ని చోట్ల భూములు కలిగి ఉన్న ఒకే గుర్తింపు కార్డు జనరేషన్ అవుతుందని తెలిపారు ఈ గుర్తింపు కార్డు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నింటికీ ఇది ఉపయోగపడుతుందని దీనికి కావలసిన ఆధార్ కార్డు లింక్ అయ్యి ఉన్న ఫోన్ నెంబరు భూమికి సంబంధించిన వన్ బి పత్రాలు తీసుకొని సంబంధిత రైతు భరోసా కేంద్రమునకు వెళ్లి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి పద్మ మాట్లాడుతూ మామిడిలో సస్యరక్షణ చర్యలు గురించి ఆయిల్ ఫామ్ వేసుకునే రైతులకు 100% మీద మొక్కలు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా అంతర్ పంటలకు మొక్క ల నిర్వహణకు కూడా నాలుగు సంవత్సరాలు రాయితీ ఇవ్వడం జరుగుతుందని వీటికి వసతి ఉన్న రైతుల అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దు - ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు... ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం వేణుగోపాలస్వామి కోవెల సెంటర్లో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు మాట్లాడుతూ ఆప్కాస్ రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు పొరుగు సేవల కార్మికులను అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శాసనసభ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఉద్యమం నిర్వహించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అని అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రైవేటు ఏజెన్సీలకి మున్సిపల్ పారిశుధ్యం పనులను అప్పజెప్పాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే కౌన్సిల్ సమావేశం రోజు నధర్నా చేపట్టాలని, మార్చి ఒకటి కలెక్టర్ ఆఫీస్ ధర్నా చేయాలని, మార్చి 5 చలో విజయవాడ మహాధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జి. గౌరీ కార్యదర్శి జె. రామారావు, యుగంధర్, జి. శంకర్రావు కార్మికులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన చేపల దుకాణాలు... రోడ్లపైనే వాహనాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రస్తుతం ప్రజలంతా బ్రాయిలర్ చికెన్ తిని అనారోగ్య పాలవడం కంటే చేపలే శ్రేష్టమని అభిప్రాయపడుతున్నారు. దీంతో పట్టణంలో రింగ్ రోడ్డు, రాజీవ్‌నగర్‌కాలనీ, అర్‌అండ్ రైతుబజార్,. గంటస్తంభం మార్కెట్లోని చేపల మార్కెట్లు కిటకిట లాడాయి. చేపల ధరలు కూడా అధికంగా ఉన్నా తప్పనిసరి పరిస్థితుల్లో కొనాల్సి వస్తోందని పలువురు మాంసాహారులు అంటున్నారు. మంగళవారం సాధారణ సమయంలో 150, 160 ఉండే చేపల ధర ఒక్కసారిగా 200 దాటింది. అలాగే మటన్ షాపుల వద్ద జనం క్యూలైన్లలో ఉండడం కనిపిస్తోంది. ఇక రింగ్ రోడ్డు రాజీవ్ నగర్ కాలనీ వద్ద ఉన్న చేపల మార్కెట్ రోడ్లపైనే ఉండడంతో ఆయా రోడ్లు రద్దీగా మారాయి. మార్కెట్కు వచ్చిన కొనుగోలుదారులు రోడ్లపై వాహనాలు నిలపడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. పలుచోట్ల వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. భారీ వాహనాలు వచ్చే సమయంలో అయితే ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఇక్కడ వాహనాలు నిలుపుదల చేయకుండా సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులను పలువురు కోరుకుంటున్నారు. ఇక రాజీవ్‌నగర్ కాలనీ వాసులైతే ఇక్కడ మార్కెట్‌కు ఎవరు పర్మిషన్ ఇచ్చారంటూ వాపోతున్నారు.

రహదారి భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'రహదారి భద్రత ర్యాలీ'ని పట్టణంలోని కోట జంక్షన్ వద్ద ఫిబ్రవరి 18న ప్రారంభించి, ఆర్టీసి కాంప్లెక్సు వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్యఅతిధిగా హాజరై, ర్యాలీ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రమాణాలు పాటించకుంటే ప్రమాదాలు జరుగుతాయన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. చాలా వరకు వాహనదారులు తమకు డ్రైవింగు చక్కగా వచ్చునని, తనకు ప్రమాదాలు జరగవన్న భావనతో ఉంటారన్నారు. హెల్మెట్ ధరించని కారణంగా ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలై, ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనదారులు చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తేప్రమాదాల నుండి బయటపడవచ్చునన్నారు. మైనర్లు ఎక్కువగా డ్రైవింగు చేసి, ప్రమాదాలకు గురవ్వడం లేదా ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. 18సం.లు కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు త్వరగా ఉద్రేకానికి గురవుతారని, వాహనాలను కంట్రోల్ చేసే సామర్థ్యం ఉండదన్న కారణంగా ప్రభుత్వం వారికి లైసెన్సులు మంజూరు చేయడం లేదన్నారు. పిల్లల బాగు కోసం, వారి భవిష్యత్తుకు ఎంతో శ్రమించే తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ తమ పిల్లలపై ఉన్న ప్రేమ కారణంగా మైనర్లకు వాహనాలను ఇచ్చి, వారిని ప్రమాదాల్లోకి నెట్టేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రతీ ఏడాది మన జిల్లాలో రహదారి ప్రమాదాల కారణంగా సుమారు 400మంది మరణిస్తుండగా, మరో 900 మంది గాయపడుతున్నారన్నారు. వాహనాలను నడుపుటలో నిర్లక్ష్యం కారణంగా ఏ తప్పుచేయని ఇతర వ్యక్తులు కూడా ప్రమాదాలకు గురై, దురదృష్టవసాత్తు ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం జరుగుతుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని రోటరీ క్లబ్ వారు చక్కని కార్యక్రమాన్ని చేపట్టి, వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించడం అభినందనీయమన్నారు.రోటరీ క్లబ్ గవర్నరు డా. ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాహనాలను నడుపుతున్నపుడు 14సెకన్లుపాటు నిర్లక్ష్యంగా ఉంటే ప్రమాదానికి గురవుతామన్నారు. కావున, ప్రతీ ఒక్కరూ వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రోటరీప్రెసిడెంట్ వినోద్, డా. పద్మకుమారి, జాయింట్ సెక్రటరీ మంజుల, సూర్యలక్ష్మి, రాజేంద్ర కురుకు, లెక్చలర్ శ్రీకాంత్, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సిఐలు ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, సూరినాయుడు మరియు ఇతర పోలీసు అధికారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. వెంకట పద్మ నర్సింగు విద్యార్థులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

విశాలాంధ్ర-బాడంగి : బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 8 మంది దివ్యాంగ విద్యార్థులకు ఇదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పని చేస్తున్న గుంట కళ్యాణి మంగళవారం అందజేశారు. త్వరలో జరగబోయే టెన్త్ పరీక్షలలో మంచి మార్కుల సాధనకోసం స్టడీ మెటీరియల్ హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ,ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు చేతుల మీదుగా దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఉపాధ్యాయిని కళ్యాణి వితరణ చేయటం చాలా సంతోషం ఉందన్నారు.ఆమెలా చాలామంది దాతలు పాఠశాలకు దివ్యాంగుల అభివృద్ధికి సాయపడుతున్నారని,ప్రతీ ఏడాది మాపాఠశాలలో దివ్యాంగ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శంకరరావు,తిరుపతిరావు దివ్యాంగవిద్యార్థులు,వారి తల్లిదండ్రులు,దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష రాసే సహాయకులు (స్క్రైబ్) పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో గల విద్యార్థులకు మంగళవారం క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం వైద్యాధికారిని ఏ.ధరణి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో టీబి వ్యాధి లక్షణాలను,టీబీ వ్యాధికి గురికాకుండా ఉండాల్సిన అంశాలపై విద్యార్థులకు సూచించారు.అలాగే విద్యార్థులచే మనవహారం నిర్వహించి నినాదాలు చేశారు. అలాగే టీబి రహిత భారతదేశానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.టీబీ ఓడిపోతుంది భారత్ గెలుస్తుంది,టిబి వ్యాధిలో దగ్గు ఒకటే లక్షణాలు కాదని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకట్రావు, ఉపాధ్యాయ సిబ్బందితోపాటు వైద్య సిబ్బంది సి హెచ్ఓ జీఎస్ఆర్ ఆంజనేయులు,హెల్త్ సూపర్వైజర్ వివి రమణ,హెల్త్ అసిస్టెంట్ డి.సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పి వి.మోహిని, ఏఎన్ఎం వి.పుష్పరాణి, ఆశా కార్యకర్తలు డి.సన్యాసమ్మ, వి.అరుణ, జి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక జిల్లా సమగ్ర శిక్షణ ఏ.పి.సి తనిఖీ

విశాలాంధ్ర-మెంటాడ : మండల కేంద్రంలోని కస్తూరి బాయి గాంధీ బాలికల విద్యాలయాన్ని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రామారావు మంగళవారం సందర్శించారు. మండల కేంద్రంలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యలో మెరుగైన బోధనా విధానాలను అనుసరించాలని పిల్లలకు ఆటలతో కూడిన బోధనా విధానం ను అనుసరించి విద్య ప్రమాణాలు మెరుగు పరుచుటకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు దాహెాదం చేస్తాయని తెలిపారు. శిక్షణ కార్యక్రమం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం మెంటాడ కేజీబీవీ ను విజిట్ చేసి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి శత శాతం ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ కె. మోహన్ రావు ఎంపీడీవో ఏ. భానుమూర్తి సిఎం ఓ ఆదినారాయణ ఏ.యమ్.ఓ ప్రసాదు యం.ఇ.ఓబి2 శివాజీ వర్మ కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ శారద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : ఎన్నికల విధులను నిర్వహించేటప్పుడు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పిఓలు, ఏపీఓలు, జోనల్ అధికారులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులను ఎన్నిసార్లు నిర్వహించినప్పటికీ, ఏమాత్రం అలసత్వం చూపించకూడదని అన్నారు. ఎప్పటికప్పుడు నిబంధనలు మారుతూ ఉంటాయని, కొత్త ఆదేశాలు వస్తుంటాయని, వాటన్నిటినీ చదవి అర్థం చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఏవిధంగా ఉంటే ఆ విధంగానే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని, సొంత నిర్ణయాలు పనికిరావని స్పష్టం చేశారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగే ఎన్నికలకు, ఈవిఎంల ద్వారా జరిగే ఎన్నికలకు మధ్య కొన్ని తేడాలు ఉంటాయని, వీటిని ప్రతీఒక్కరూ గ్రహించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి తీసుకొనే దగ్గర నుంచి, ఓటింగ్ పూర్తిచేసి తిరిగి అప్పగించే వరకూ పాటించాల్సిన నిబంధనలు, నింపాల్సిన పత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచతప్పకుండా పాటించాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా, రీపోలింగ్‌కు అవకాశం ఇవ్వకుండా పోలింగ్‌ను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ ఎన్నికల శిక్షణ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ, పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత చేయాల్సిన విధులను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఆర్‌డిఓ డి.కీర్తి ఇతర అంశాలను వివరించారు.

ముమ్మరంగా అమ్మవారి జాతర ఏర్పాట్లు

విశాలాంధ్ర-చీపురుపల్లి : మార్చి నెల రెండు మూడు నాలుగు తేదీలలో చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాటులను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో గల అమ్మవారి ఆలయం వరకు రోడ్డులకు ఇరువైపులా విద్యుత్ కాంతుల వెలుగులను ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం నాడు చీపురుపల్లి మూడు రోడ్ల కూరలలో గల దేవాలయ ముఖ ద్వారమును నిర్వాహకులు శుభ్రపరిచారు. అదేవిధంగా మూడు రోజులపాటు జరగనున్న జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి ఏర్పాట్లను శర వేగముగా జరుపుతున్నారు. చీపురుపల్లి నుండి శ్రీకాకుళం పోవు ప్రధాన రహదారిలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా యాత్ర జరిగే మూడు రోజులు పాటు వాహనాలను మళ్ళించడానికి రావివలస కూడలి నుండి తోటపల్లి కాలువ మీదుగా ఎలకలపేట వరకు వాహనాలను మళ్లించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అదేవిధంగా జాతర జరిగే ప్రధాన రహదారిలో సైతం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు వాటిల్లకుండా ప్రధాన రహదారికి ఆనుకొని పోలీసుల నిబంధనల మేరకు షాపులను ఏర్పాటు చేస్తున్నారు. కమిటీ నిర్వాహకులు, అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ పేద, మధ్య తరగతి వర్గాల వారికి ఎంతో ఉపయుక్తమని థోష్నివాల్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. తోష్నివాలా వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం పట్టణంలోని కంటోన్మెంట్ ఉడా కాలనీ పార్క్ లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరానికి హాజరైన వారికి ఉచితంగా బిపి, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి, వంశీధర్, ప్రతినిధులు జి. పి. దానూక, నాలుగేస్సలు రాజు, ఏరియా కోఆర్డినేటర్. మరియు ఆర్. సీ.కర్రోతు సత్యం, కె. ఎర్నాయుడు, త్యాడా చిరంజీవి రావు, పప్పు విశ్వనాథ్ లతో పాటు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కంటోన్మెంట్, పాల్ నగర్, సాలిపేట, బొబ్బాదిపేట, ఉడా కాలనీ, కాళీ ఘాట్ కాలనీ, దుప్పాడ, అయ్యన్న పేట తదితర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వైద్య సేవలు వినియోగించుకున్నారు.

గాదె శ్రీనివాసులునాయుడుకి ఎస్‌టియు మద్దతు

ఎస్.టి.యూ నాయకులు డి.శ్యామ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక పి ఆర్ టి యు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంకు ఎస్ టి యు నాయకులు దాడిచిలుక శ్యామ్, వసంతల గోవిందరావు ఆధ్వర్యంలో ఎస్.టి.యు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం తన సంపూర్ణ మద్దతు గాదె శ్రీనివాసులు నాయుడు కి తెలుపుతున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఒక్క నాయుడు కి మాత్రమే ఉపాధ్యాయ సమస్యలను సాధించగల సత్తా ఉందని తెలిపారు. నాయుడుని గెలిపించే వరకు తాము జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తామని తెలిపారు. అన్ని మానేజ్మెంట్ ఉపాధ్యాయుల సమస్య ల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని అటువంటి వ్యక్తి మండలిలో ఉంటే ఉపాధ్యాయ లోకానికి మంచి జరుగుతుందని తెలిపారు. ఎస్‌టియు రాష్ట్ర సంఘం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏ ఒక్క అభ్యర్థికి బహిరంగంగా మద్దతు ప్రకటించలేదన్నారు .ఉత్తరాంధ్ర జిల్లాలలో స్థానిక పరిస్థితులు ఉపాధ్యాయుల శ్రేయస్సు దృష్ట్యా ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రధానంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాలో ఎస్.టి.యూ ముఖ్య నాయకులు శ్రీనివాసులు నాయుడు గెలుపు కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు శ్రీనివాస్ దొర, లచ్చన్న ,సత్యనారాయణ,నాయుడుమహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బారావమ్మ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆప్కాస్‌ను రద్దు చేస్తూ ఏపీ క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకొని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్బీజీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు చేస్తూ క్యాబినెట్ చేసిన నిర్ణయం వల్ల రాష్ట్రంలో లక్షలాదిమంది ఔట్సోర్సింగ్ కార్మికుల పరిస్థితి పెనం లోంచి పోయి మీదకు పడినట్లు అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అయితే మొత్తం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. అంతే గాని మరలా థర్డ్ పార్టీ విధానం లో కార్మికుల్ని బందీలను చేసి వారి శ్రమను కొల్లగొట్టాలని చూస్తే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికీ అనేక రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేయడం లేదని, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ , తదితర చట్టబద్ధమైన హక్కులు అమలు కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలకు అండగా నిలుస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా దుర్మార్గమైన వైఖరి తీసుకుంటుందని, రిటైర్ అయిన వారిని నిర్దక్షిణంగా ఇంటికి పంపించి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని మండిపడ్డారు. చివరికి వాటర్ సప్లై, నైట్ శానిటేషన్, స్ట్రీట్ లైట్, తదితర విభాగాల్లో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కార్మికులకి సకాలంలో జీతాలు చెల్లించకుండా పిఎఫ్ ఈఎస్ఐ కట్టకుండా, నచ్చినట్లు విధుల నుంచి తొలగించి ఇబ్బందులు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన అందులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. ఎయిర్బస్ డ్రైవర్లకు పిఎఫ్ అమలు చేయాలని చట్టం చెబుతున్న యాజమాన్యాలు పట్టించుకోవడంలేదని, కనీస వేతనాలు అమలు చేయకుండా యాజమాన్యాల ఇష్టానికి ఆర్టీసీ అధికారులు తలకి వేతన ఒప్పందం కూడా చేయడం లేదన్నారు. వాలంటీర్లను కొనసాగిస్తాం, పదివేలు వేతనం ఇస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు వారిని తొలగించే మోసం చేశారని, సచివలయ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రానున్న కాలంలో ఈ సమస్యలపై కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ. జగన్మోహన్రావు ,బి రమణ, నాయకులు పాపారావు, భాస్కరరావు, గురుమూర్తి, రాఘవ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం తిమిడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జాతీయ ఆంగ్లభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంకి ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాశరావు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం షేక్స్పియర్ చిత్రపటానికి పూలమాలలు వేసి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు సుందరాడ అప్పారావు మరియు సిస్టర్ ప్రశాంతి ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులు తయారుచేసిన బోధన సామాగ్రి మరియు చార్టు ప్రదర్శన ఏర్పాటు చేశారు. మరియు ఈకార్యక్రమంలో భాగంగా ఆంగ్ల భాష ప్రాముఖ్యతపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన , డిబేట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు సులభంగా ఆంగ్ల భాష నేర్చుకునే విధంగా ఆంగ్ల క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్య రావు, గోపాలరావు ,కృష్ణ, జగదీష్, కళ్యాణి, సులోచన, నిర్మల ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదన్న హైకోర్టు తీర్పును వెంటనే అమలుచేయాలి : ఎంపీపీ సురేష్ ముఖర్జీ

విశాలాంధ్ర-వంగర : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం ఎన్.ఆర్.ఇ.జి.ఏ)- 2005 ప్రకారం ఉపాధి హామీ పనులలో 50 శాతం కూలీలు కచ్చితంగా పని కల్పించాలనీ, ఎట్టి పరిస్థితులలో యంత్రాలతో పనులు చేయించడం, ప్రైవేటు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం సరియైన చర్య కాదని, వీటిని వెంటనే నిలుపు దల చేయాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ అన్నారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీ గ్రామ నిభందనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం నేరంగా పేర్కొన్నారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని, ఉపాధి హామీ పనులను గ్రామసభల తీర్మానాలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో నిమిత్తం లేకుండా, తమ ఇష్టారీతిన కాంట్రాక్టర్లకు అప్పగిస్తుందని ఇది అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈవిధంగా పనులను అప్పగించడానికి ప్రయత్నిస్తున్న దీనిపై హైకోర్టును ఆశ్రయించగా, ఇది ఉపాధి హామీ చట్టం ఉల్లంఘన క్రిందికి వస్తుందని, చట్ట విరుద్ధమని, అలా ప్రైవేటు కాంట్రాక్టర్లకు కేటాయించిన పనులను వెంటనే రద్దు చేయాలని తీర్పు ఇచ్చిన ట్లుఆయన వెల్లడించారు. ఉపాధి హామీ చట్టం అమలులో ప్రధాన భూమిక పోషిస్తున్న డ్వామా పి.డి, జడ్పీ సీఈవో, ఎంపీడీవో, సిఓ, ఏపీవో తదితర సంబంధిత జిల్లా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనుల పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన వివరించారు. ఉల్లంఘించిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని, ఏ ఉద్దేశం కోసం ఉపాధి హామీ చట్టం వచ్చిందో ఆఉద్దేశం నెరవేరడం కోసం జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సభల్లో ఆమోదించిన పనులను మాత్రమే చేయాలని వివరించారు.

ధాన్యం లోడింగ్, రవాణా చార్జీలు ఇవ్వాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : 2021-22 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఇచ్చిన రైతులకు లోడింగ్, రవాణా ఛార్జీలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. ధాన్యం లోడింగ్, రవాణా చార్జీలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం వ్యవసాయ సహకార సొసైటీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సొంత ఖర్చులతో ధాన్యం తెస్తే ప్రభుత్వమే రైతులకు లోడింగ్, రవాణా చార్జీలు చెల్లిస్తామని చెప్పడంతో రైతులు సొంత ఖర్చులతో ధాన్యాన్ని పంపించారన్నారు. ప్రభుత్వం లోడింగ్, రవాణా చార్జీలను సొసైటీలకు జమ చేసినప్పటికీ రైతులకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం కలుగజేసుకుని రైతులకు లోడింగ్, రవాణా ఛార్జీలు చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ప్రసాద్, త్రినాధ, సాంబయ్య, రైతులు పాల్గొన్నారు.